పెండ్లి చేసుకుంటానని..

ఖైరతాబాద్, ఏప్రిల్ 16 : పెండ్లి చేసుకుంటానని నమ్మించి.. ఓ మహిళను మోసగించిన వ్యక్తిని ఖైరతాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తుమ్మలబస్తీకి చెందిన కోమటి శ్రీనుబాబు (45) వ్యాపారి. అతడికి భార్యా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేరేడ్‌మెట్‌కు చెందిన 34 ఏండ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. ఆమెను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. కొంత కాలం కలిసి తిరిగారు. తీరా పెండ్లి చేసుకోమని ఆ మహిళ నిలదీయడంతో ముఖం చాటేయడంతోపాటు బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, శ్రీను బాబును అరెస్టు చేశారు.

HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
A.S.NO. 457 OF 2023

BETWEEN:
SMT.SHYAMALA @ SABITHA W/o. B.Krishna Reddy, Aged about 43 Years, Occ: Housewife, R/o.Shankarpally Village and Mandal, Ranga Reddy District. .. PETITONER/APPELLANT

AND

1. SMT.SAVITHRAMMA W/o. R. Satyanarayana Reddy, Aged about 63 Years, Occ: Housewife, R/o. Plot No.70, B.N. Reddy Nagar, Ranga Reddy District. **2.** SMT. BHARATHAMMA W/o. Late V. Prathap Reddy, Aged 58 about Years, Occ: Housewife, R/o.11-136, Mallana Basti, IDA Bollaram, Jinnaram Mandal, Medak District. **3.** SMT.BHUSHANAMMA (Died Per LR's Respondent No's 13 to 16) **4.** SMT.KRISHNA VENI W/o. Late V. Pratap Reddy, Aged about 54 Years, Occ: Housewife, R/o.6-27, IDA Bollaram, Jinnaram Mandal, Medak District. **5.** SMT.AMARAVATHI, W/o. J.Linga Reddy, Aged about 52 Years, Occ: Housewife, R/o.15, East Gandhinagar, Nagarum, Hyderabad. **6.** SRI. SRIKANTH REDDY, S/o. Late Hanuman Reddy, Aged about 28 Years, Occ: Employee. R/o H.No. 157/6, Staff Road, Sikh Village, Secunderabad-500009. **7.** SMT.PRASANNA D/o. Late Hanumanth Reddy, W/o. M.Narender Reddy, Aged about 30 Years, Occ:Housewife, R/o. 157 /B, Type-I, BHEL Township, Ramchandrapuram, Hyderabad. **8.** SRI.K.R.SADANAND REDDY S/o. K.L.Ranga Reddy, Aged about 58 Years, Occ: Self Employee, R/o. 157/6, Staff Road, Sikh Village, Secunderabad-500009. **9.** SMT.RUPA W/o. Ch.Venkat Reddy Aged about 41 Years, Occ: Housewife, R/o. Creative View Apartments, Anupuram, ECIL, Kushaiguda-500062. **10.** SMT.HEMALATHA W/o. M.Srisailam Reddy, Aged about 35 years, Occ: Housewife, R/o. Plot No. 157, Sai Nagar Colony, Kapra, Hyderabad. **11.** SRI.K.R.NARENDER REDDY S/o. K.L.Ranga Reddy, Aged about 37 Years, Occ: Business, R/o. 157/6, Staff Road, Sikh Village, Secunderabad-500009. **12.** SMT.K.ANDALAMMA W/o. Late K.L.Ranga Reddy Aged about 61 Years, Occ: Housewife, R/o. 157/6, Staff Road, Sikh Village, Secunderabad-500 009. **13.** SMT.V.MAMATHA W/o. Surender Reddy, Aged about 35 years, Occ: Housewife, R/o. e-42, Madhura Nagar, Yousufguda, Secunderabad. **14.** SMT.B.MADHURA W/o. Koteshwar Reddy, Aged about 32 Years, Occ: Housewife, R/o. 7-1-531, Near MRO Office, Ameerpet, Hyderabad. **15.** SMT.V.SWACHITHA W/o. Kondal Reddy, Aged about 30 Years, Occ: Housewife, R/o. B-121, Plot No. 2, Madhuranagar, Yousufguda, Secunderabad. **16.** SRI. V. MANOI KUMAR REDDY S/o. Late M.Sudarshan Reddy, Aged about 28 Years, Occ: Private Employee, R/o GF-10, Vindya Apartments, Ameerpet, Hyderabad. **17.** SRI. R. NARENDER REDDY S/o.R.Satayanarayana Reddy, Aged about 56 years, Occ: Carpenter, R/o.17-2-707, Madannapet, Saidabad, Hyderabad-500059. **18.** SMT. T. RAMA W/o.T.Mohan Reddy, Aged about 54 years, Occ: Housewife, R/o. Rajamnagar, Rajannabaye, Aliabad, Hyderabad–500 101. **19.** SRI. R. SRINIVAS REDDY S/o.R. Satayanarayana Reddy, Aged about 53 years, Occ: CRPF, R/o.Plot No.28, Almasguda, Bharat Gas Godown, Rajeev Gruha Kurpa, Maruthinagar, Hyderabad. **20.** SMT. K. SHOBHA W/o.K.Krishna Reddy, Aged about: 50, Occ: Housewife, R/o. 18-1-292/62, Shivaji Nagar, Uppuguda, Falaknama, Hyderabad - 500 053. **21.** SRI. R. MAHENDER REDDY S/o.R.Satayanarayana Reddy, Aged about 48 years, Occ: Self - employed, R/o. 18-1-292/62, Shivajinagar, Uppuguda, Charminar, Hyderabad - 500 053. **22.** SRI. R. MADHUSUDHAN REDDY, S/o.R.Satayanarayana Reddy, Aged about 46 years, Occ: Finance, R/o.Near Plastic Company, Babulreddy Nagar, Kattedan, Rajendranagar, Hyderabad – 500 077. **23.** SMT. K. VANI W/o.Koteswara Reddy, Aged about 44 years, Occ: Business, R/o. H.No.8-2-53, Near Champapet, Karmangahat Hanuman Temple, Hyderabad - 500 079. **24.** SMT. P. VASANTHA KUMARI W/o.Venkat Reddy, Aged about 42 years, Occ: Farmer, R/o. H. No.2-29, Begarkancha Village, Meerkananpet, Ranga Reddy District- 501 509. .. RESPONDENTS/RESPONDENTS

NOTICE

The Petitioner/Appellant had filed the above Appeal with A.S.No.457 of 2023 against Judgment and Decree Dated 25.07.2023 in OS No.160 of 2011 on the file of the Hon'ble XI Additional District Judge, Ranga Reddy District, At: L.B.Nagar. In spite of issuing personal notices for the appearance of the Respondent Nos.17 to 23 in the above referred Appeal, the notices were returned with various endorsement such as no such person, insufficient address. Therefore, The Hon'ble High Court on 03.04.2024 was pleased to Order for publication of Notice for Respondent Nos. 17 to 23 for their appearance in the above Appeal with AS No.457 of 2023 and the matter is posted to 25.04.2024. Therefore, you may appear before the Hon'ble High Court for State of Telangana At: Hyderabad either personally or through your authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
For M/s. **RESU LAW OFFICE** Advocates
8-2-293/82/158/A. MLA's, Colony. Road No. 12. Banjara Hill, Hyderabad-500 034
Tel : 040-2355 8778 / 2356 8778. e-mail: resulawoffice@gmail.com

సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ రష్మి పెరుమాళ్

వీసా గడువు ముగిసినా ఇక్కడే తిష్ట

డ్రగ్ దందా చేసే పాలస్తీనా శరణార్థితో దోస్తీ..
మొరాకో దేశస్తుడు డిపోర్టు
విదేశీయులకు ఇల్లు అద్దెకు ఇచ్చే సమయంలో
అన్ని పత్రాలను పరిశీలించండి.. డీసీపీ రష్మి పెరుమాళ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): వీసా గడువు ముగిసినా.. అక్రమంగా నగరంలో తిష్టవేసిన కింగ్‌డమ్ ఆఫ్ మొరాకోకు చెందిన ఓ యువకుడిని డిపోర్టు చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. మంగళవారం సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రెండు వారాల కిందట హెచ్‌న్యూ (హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్) అధికారులు పంజాగుట్ట పరిధిలో డ్రగ్స్‌కు అలవాటుపడి, విక్రయిస్తున్న సాహీద్ అలీ మహ్మద్ అల్ కఫ్రి, డ్రగ్స్ సరఫరా చేస్తున్న రోబి భరత్ కళ్యాణిను అరెస్ట్ చేశారు. అరెస్టయిన సాహీద్ పాలస్తీనా నుంచి వచ్చిన శరనార్థి. డ్రగ్స్‌కు అలవాటుపడిన వీరిద్దరూ పబ్బులకు వెళ్లి, అక్కడ కొత్త వారిని పరిచయం చేసుకున్నారు. ఆ తర్వాత డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడ్డారు. విచారణలో వీరి స్నేహితుడైన మొరాకో దేశానికి చెందిన అచ్‌బిలి అమైన్ గురించి వెలుగులోకి వచ్చింది. అచ్‌బిలి తల్లిదండ్రులది మొరాకో కాగా.. సౌదీ అరేబియాకు వలస వెళ్లారు. అచ్‌బిలి సౌదీ అరేబియాలోనే తన పాఠశాల విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం 2018లో తెలంగాణకు వచ్చాడు. అతడికి మొరాకో దేశానికి చెందిన పాస్‌పోర్టు గడువు 2021 వరకు మాత్రమే ఉంది. అతడు పబ్‌లకు వెళ్లి, గంజాయి అలవాటు చేసుకున్నాడు. సాహీద్ అలీ మహ్మద్ అల్ కఫ్రీతో పాటు మరో స్థానిక మహిళతో స్నేహం చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది.

డిపోర్టు చేస్తున్నాం..

అచ్‌బిలిని అదుపులోకి తీసుకొని సీసీఎస్‌లోని డిపోర్టేషన్ కేంద్రానికి తరలించారు. అనంతరం మొరాకో దేశానికి పంపించేందుకు భారత్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మొరాకో ఎంబసీతో సంప్రదించి, డిపోర్టేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి అచ్‌బిలిని అతడి దేశానికి పంపిస్తున్నామని డీసీపీ తెలిపారు.

ఒకే డాక్టర్‌తో సర్టిఫికెట్లు..

విదేశాల నుంచి వచ్చి ఇక్కడ ఉంటున్న వారిలో చాలా మంది నిబంధనలు పాటించడం లేదని, డ్రగ్ పెడ్లర్లతో దోస్తీ చేస్తున్నారనే సమాచారం తమ వద్ద ఉన్నదని, హెచ్‌న్యూ ఇలాంటి విషయాలపై ఫోకస్ పెట్టిందని డీసీపీ తెలిపారు. అక్రమంగా తిష్ట వేస్తున్న వారితో పాటు వీసాలకు సంబంధించిన అంశంలో ఒకే వైద్యుడికి చెందిన సర్టిఫికెట్లు ఎక్కువగా ఉంటున్నాయని, దీనిపై ఆరా తీస్తున్నామన్నారు. విదేశాల నుంచి వచ్చి.. ఇక్కడ ఉంటున్న వారికి ఇల్లు అద్దెకు ఇచ్చే సమయంలో పాస్‌పోర్టు, వీసాలను ఇంటి యజమానులు తప్పనిసరిగా పరిశీలించాలని డీసీపీ సూచించారు.

రాజస్థాన్ టూ హైదరాబాద్ డ్రగ్ స్మగ్లింగ్.. ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తెచ్చి, విక్రయిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్లను ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఎల్బీనగర్ ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మనోజ్ విష్ణోయ్ జీవనోపాధి కోసం తెలంగాణకు వచ్చి, కరీంనగర్‌లో గ్యాస్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. జోద్‌పూర్‌కు చెందిన ట్రక్ డ్రైవర్ బుద్ధ రామ్ అలియాస్ శివాజీతో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. వీరిద్దరు కలిసి రాజస్థాన్‌లో ఓపీఎం, ఎండీఎంఏ డ్రగ్‌ను తక్కువ ధరకు కొని, హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ చేసుకున్నారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన డ్రగ్ విక్రయదారుడిని సంప్రదించి, రూ.5 వేల నుంచి రూ. 6 వేలకు ఓపీఎం ఒక గ్రామ్, రూ.2 వేల నుంచి రూ.4 వేలకు ఎండీఎంఏ ఒక గ్రాము కొని.. దానిని హైదరాబాద్‌లో రూ.10 వేల నుంచి రూ. 12 వేలకు ఒక గ్రామ్ చొప్పున విక్రయించాలని నిర్ణయం తీసుకొని, అమలు చేస్తున్నారు. ఇటీవల భారీగా డ్రగ్స్ తెస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, ఉప్పల్ పోలీసులు కలిసి ఇద్దరిని భగాయత్ వద్ద పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 500 గ్రాముల ఓపీయం, 100 గ్రాముల ఎండీఎంఏ, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. బుద్ధ రామ్‌పై కేసులు ఉన్నాయని, ఆ కేసుల్లో ఇప్పటి వరకు పట్టుబడలేదని డీసీపీ పేర్కొన్నారు.

ఒవైసీ బ్రదర్స్‌ను చంపాలనుకుంటున్నారు..

ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

చాంద్రాయణగుట్ట,ఏప్రిల్ 16: మజ్లిస్ పార్టీ ఒవైసీ బ్రదర్స్‌ను చంపేందుకు ప్లాన్ వేస్తున్నారని చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పాతబస్తీ రాయల్ క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన తఖ్రీబ్ ఈద్ మిలాబ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీలో మజ్లిస్ పార్టీ బలంగా ఉన్నదని కొందరు ఒవైసీ బ్రదర్స్ పై కక్ష కట్టారన్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ, అసదుద్దీన్ ఒవైసీ సోదరులను జైలుకు పంపి, వైద్యం పేరుతో విషమిచ్చి, లేదా గన్‌తో కాల్చి చంపాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అయినా, మేం ఎవరికీ భయపడేది లేదన్నారు. ఎవరూ ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు గెలుపు మాదేనన్నారు.

ఒవైసీ సోదరులను ఎక్కడికి పంపాలో ఆలోచిస్తాం..

అబిడ్స్, ఏప్రిల్ 16 : తమను చంపాలని కుట్రలు చేస్తున్నారన్న ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఘాటుగా స్పందించారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఒవైసీ సోదరులు అభివృద్ధి గురించి మాట్లాడారని, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోసారి ముస్లింలను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒవైసీ సోదరులారా మిమ్మల్ని బుల్లెట్‌తో చంపాలనుకోవడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటవుతుందని.. అప్పుడు ఒవైసీ సోదరులను ఎక్కడికి పంపాలో ఆలోచన చేస్తామన్నారు.

సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ గిరిధర్

స్నాప్‌చాట్‌లో పరిచయమై..

బాలికకు మాయమాటలు చెప్పి.. నగదు, నగలు తీసుకున్న యువకుడు
పోలీసులకు ఫిర్యాదు.. యువకుడి అరెస్టు

అడ్డగుట్ట, ఏప్రిల్ 16 : స్నాప్‌చాట్‌లో పరిచయమైన ఓ యువకుడు.. మాయమాటలతో బాలికను నమ్మించాడు. ఆమె వద్ద నుంచి నగదు, నగలు తీసుకొని కటకటాల పాలయ్యాడు. ఈ ఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మంగళవారం చిలకలగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ ఆర్.గిరిధర్, ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్ వివరాలను వెల్లడించారు. చిలకలగూడ ప్రాంతానికి చెందిన 13 ఏండ్ల బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. ఆమెకు స్నాప్‌చాట్‌లో అర్జున్‌రెడ్డి ప్లే బాయ్ ఐడీతో కడప జిల్లాకు చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి (19)తో పరిచయం ఏర్పడింది. విజయ్‌కుమార్ రెడ్డి బెంగళూరులోని పీజీ హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ చదువుతున్నాడు. బాలికతో ఏర్పడిన పరిచయంతో అతడు అప్పుడప్పుడు బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు కూడా వచ్చి వెళ్లాడు. ఈ మధ్య కాలంలో ఆ యువకుడు తరచూ బాలికతో మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు ఆరోగ్యం సరిగా లేదని, వైద్యం చేయించేందుకు డబ్బులు కావాలని కొన్నిసార్లు, ఇతర కారణాలు కూడా చెబుతూ.. బాలిక నుంచి రూ. 1.50 లక్షల నగదు, 16 తులాల బంగారం తీసుకున్నాడు. ఈ నెల రెండో తేదీన ఇంట్లో నుంచి రూ. మూడు వేలు పోయాయి. ఇంట్లో బాలిక మినహా ఎవరూ లేకపోవడంతో అనుమానం వచ్చి.. ఇంట్లో దాచిన నగలు, నగదును కుటుంబ సభ్యులు చూడగా.. కనిపించలేదు. దీంతో కుటుంబ పెద్ద చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విజయ్‌కుమార్ రెడ్డి బాలికను మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. సోమవారం రాత్రి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో విజయ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరం అంగీకరించాడు. అతడి వద్ద నుంచి 16 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని, అరెస్టు చేశారు.

897 ఆయుధాల డిపాజిట్

మేడ్చల్, ఏప్రిల్ 16 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ కలిగి ఉన్న వారి వద్ద నుంచి 897 ఆయుధాలను పోలీస్ శాఖ ద్వారా డిపాజిట్ చేయించుకున్నారు. ఆయుధాల లైసెన్స్ ఉన్న వారందరికీ పోలీసు శాఖ నుంచి తొలుత నోటీసులు జారీ చేశారు. దీంతో లైసెన్స్ దారులు తమ ఆయుధాలను డిపాజిట్ చేసినట్టు అధికారులు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి ఆయుధాలు వారికి అప్పగించనున్నారు. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు పార్లమెంట్ ఎన్నికల నామినేషన ప్రక్రియ కొనసాగనున్నది. జిల్లా వ్యాప్తంగా నేర చరిత్ర ఉన్న 753 మందిని బైండోవర్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఉండేందుకు నగదు, మద్యం రవాణాపై అధికారులు దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేయడంతోపాటు జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో నిఘూను పెంచారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

బైక్ అదుపు తప్పి.. మున్సిపాలిటీ ఉద్యోగి మృతి

మేడ్చల్, ఏప్రిల్ 16 : బైక్ అదుపుతప్పి, మున్సిపాలిటీ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ప్రమాదం మేడ్చల్ పీఎస్ పరిధిలో రాజబొల్లారం గ్రామ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కిష్టాపూర్ నివాసి భిక్షపతి మున్సిపాలిటీలో శానిటేషన్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం ఆయన ములుగు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి, తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ఇంటికి వస్తున్నాడు. మార్గమధ్య ఉన్న వేంకటేశ్వర గుట్ట వరకు రాగానే బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల్లో మున్సిపాలిటీ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తు పాల్గొని, కన్నీటి వీడ్కోలు పలికారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

MACHINARY FOR SALE
★**MFG Machinary For Sale** CNC Turning, Milling & Grinding Machines Industrial Furnaces & Special Purpose HVOF& PTA Coating & Hard Facings Machines. ASM Thermal Spray Pvt Ltd: **Cont: 9177274455** NT-340421

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328121

PACKERS & MOVERS
★**Sri Sai Packers & Movers Local and all over India,** Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL
★**చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ** కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

OLD AGE HOME

★**వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్** బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311886

TOURS & TRAVELS
★**మహదేవ టూర్స్: చార్‌దామ్ యాత్ర 26 మే,** దోదామ్ యాత్ర 10 మే, అమర్‌నాథ్ + నవదేవి యాత్ర 2 జులై, అమరనాథ్ + వైష్ణవి 7 జులై, ముక్తినాథ్ యాత్ర 11 జూన్ @ 9908844377. NT-311980

PLOT FOR SALE

★**న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్** లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994
★**శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP** లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320
★**GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft.** రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

PLOT FOR SALE
★**హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా** అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412
★**షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP** లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878
★**పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు,** బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971
★**రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్** X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్ర: 7095344396. NT-319999
★**Foxconn కంపెనీ RR Dist కలెక్టరేట్ కు** అతి దగ్గరలో 25 ఎకరాల HMDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు, క్లబ్ హౌజ్ కలవు. స్పాట్ రిజి॥, లోన్స్ కలవు. ఫోన్: 8978470361 NT-340422

HMDA పరిధిలో
★**ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా** లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

FLAT FOR SALE
★**Kukatpally Pragathi Nagar 2BHK Flats 50 Lakhs, 3BHK Flats 66 Lakhs,** Occup: 25 Months Villas Dundigal ORR Exit 5. Rs. 1.20 Crores. Kamkole Sadashivpet Lemon Tree Resorts DTCP RERA Plots Bank Loans. Wanted Marketing Associates, Teams, Commission basis. Contact: 7416613247. NT-327857

WANTED
jobs Apply Now!
★**అర్జెంటుగా (డైలీ) పేమెంట్ క్యాటరింగ్ బాయ్స్** కావలెను. 1,000-2000/-, (తెలుగు) మాట్లాడే టె॥ కాలర్, సె॥ గార్డ్స్ స్టాఫ్ కావలెను. స్పాట్ జాయినింగ్ (All Areas). Ph: 6309433980, 7396900132. NT-327998
★**ప్రముఖ రియల్ ఎస్టేట్** కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

WANTED
★**HYD అతి పెద్ద షోరూమ్ లో వివిధ పోస్టులకై** 235 మంది స్పాట్ సెలెక్షన్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, మేనేజర్లు, HR, డ్రైవర్స్ etc. 7th - PG పాస్/ఫెయిల్. జీతం: 12-25K+ వసతి+ మీల్స్. ఫోన్: 8919283505 NT-311985

SECURITY GUARDS & DRIVERS
★**ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో పనిచేయడానికి సెక్యూరిటీ సిబ్బంది** పురుషులు మరియు స్త్రీలు కావలెను 12 గంటలు జీతం: 13K to 14K మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. 16K జీతం. మదినగూడ, చింతల్, బీఎన్ రెడ్డి, ఎస్ రావు నగర్. ఫోన్: 8500199996. NT-327891

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
★**షేక్‌పేట్ దర్గాలో పనిచేయుటకు** సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ESI, PF కలదు. SBN Security Services. పంజాగుట్ట. ఫోన్: 9121949397, 8790888171 NT-311827

LOST
★**I, SYED AHMED MOINUDDIN, S/o,** SYED ISMAIL, Resident of H.No. 1-7-510/A/1/B, Hari Nagar, Ramnagar, Musheerabad, Hyderabad 500020, TS. I have Lost my expired Passport bearing no. G1399805,while travelling from Ramnagar to Musheerabad if found pls contact me. 9121642100 NT-328123
★**I, Cheruku Vamsi Vishal, R/o. Namitha** Palace, 11-14-394/305, Siris Rd, Siri Nagar, Lb Nagar, Hyd-74 Have Lost my Passport A9848049, Contact 9346552600 NT-00345
★**I, A. Subhananda Rao, S/o.** A. Veera Raghavaiah, R/o. H.No: 3-6-602/104, Soundarya Residency, Street No:8, Himayathnagar, Hyderabad. Lost my Linked Document No. 1873/2000, Dated: 26-06-2000, Registered at S.R.O. Hyderabad While Traveling from Narayanguda to Himayathnagar. If found kindly Contact me at Cell No: 9000887130. NT-775
★**I, Gunupudi Janaki,** W/o late Gunupudi Nageswararao, R/o. H.no: B-442, Sector-3, NGO's colony, Vanasthalipuram, Ranga reddy dist, 500070. Lost my House Original sale deed No. 277/2003, Dt: 27-2-2003 of the above said House at 11.a.m. on 11-04-2024 near Canara Bank, Vanasthalipuram, Rangareddy dist, Hyderabad. If any found **Ph: 9010619959** NT-327999

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No